# రంగస్థలంపై హత్య ★

రా జా

★

సుందర్ మరో గ్లాసుడు సారా వింపాడు గ్రీన్‌రూములో తన డ్రసింగ్ టేబిల్ ముందర కూర్చుని.

ఆ గ్లాసు ఖాళీచేసి, గుడ్లెర్రజేసి, "అయితే సుభద్ర ఈ దగాకోరు ప్రకాశం అంటే పడి చస్తోంది గాదూ? నేనంటే ఏమనుకుందో! నేను చేదయ్యాను కాబోలు! మొగుణ్ణి అన్నాక ఎంత అయినా ఓర్పు వహించడానికి ఒక హద్దంటూ ఉంది, చూద్దాంగా ఏమవుతుందో!" అనుకున్నాడు.

ఇంతట్లోకే అతనికి సుభద్రమీద ప్రేమజ్ఞప్తికి వచ్చి, బల్లమీద తలఆనించి "సుభద్రా!" అని వెక్కి-వెక్కి ఏడ్వడం ఆరంభించాడు.

సుందర్ యిప్పుడు మంచిపేరులో ఉన్నాడు. నాటకాల్లో అతను వరసగా అన్నిచోట్లకీ 'బుక్' అయిపోతున్నాడు. అంత పెద్దపేర్లో ఉన్నవాడు యిలా యింత చంటిపిల్లాడిలా ఏడుస్తున్నాడంటే అది చాలా సానుభూతి చూపించాల్సిన విషయం

మొదట్లో సుందర్, సుభద్రా ఒకళ్ళనొకళ్ళు చాలా ప్రేమించుకుని పెళ్ళిచేసుకున్నారు. వాళ్ళిద్దరికుండే అన్యోన్య దాంపత్యం ఈ ప్రకాశ్ మూలంగా పోయిందా ఏమిటి?—అనే ప్రశ్న కలుగుతుంది.

ప్రకాశ్ రంగంమీదకి కొత్తగా వచ్చినా మంచిపేరు వస్తోంది అతనికి. నటనలో కాక అందంలోకూడా సుందర్‌ని మించిన చెయ్యాతనిది. అతను మాట్లాడుతూంటే తేనెలొలికినట్టుగా ఉంటుంది యవ్వనంలో వెలుగుతున్న అలాంటి ప్రకాశ్‌తో ప్రేమలో పడిందా సుభద్ర? ఏమో అయినా అది అసాధ్యం కాదు

మొదట్లో ప్రకాశ్‌తో సుభద్ర చనువుగా మాట్లాడుతున్నా సుందర్ అట్టే యిదగా తీసుకోలేదు. కాని అతనిపేరు పైకొస్తున్నకొద్దీ తను ఏదో తక్కువగా చూడబడుతున్నట్టూ, ఆమె అతన్ని ప్రేమిస్తున్నట్లూ అనిపించింది అతనికి.

సుందర్ ఎన్నోసార్లు ఈ అనుమానంనించి తప్పించుకుందామని ప్రయత్నించాడు కాని అతని కళ్ళముందు చిరునవ్వులూ, కిలకిలలూ మెదుల్తున్నాయి ఈ దృశ్యాన్ని అతడు మెదడులోంచి పారద్రోలుకుందామనుకుంటూంటాడు. కాని అతనికది అసంభవం అవుతోంది. దీనికొకటే ఉపాయం కనిస్తోందతనికి....హత్య!

అవును, అది చాలా సులభం అతను మరో గ్లాసుడు సారాతాగి భయంకరంగా నవ్వాడు. ఆ నాటకం ఆఖరిరంగంలో తాను సుభద్రని ప్రేమిస్తున్న ఆ ప్రకాశ్‌ని తిట్టి చివరికి క్రోధం మంచిపోతూంటే తుపాకీతో పేలుస్తాడు అప్పుడు. అది గుండెల్లోకి దూసుకుని (నాటకంలో) ప్రకాశ్ చనిపోతాడు. అప్పుడు ఆమె ప్రకాశ్‌మీదపడి ఏడుస్తుంది. తాను క్షమాపణ కోరుకుంటాడు అదీ రంగం.

ను మైకంలో అనుకున్నాడు. "ఆః! రాత్రి శబ్దం పొగలు వచ్చేట్లాగ కాకీ తో కాకుండా, నిజం తుపాకీలో గుళ్లుపెట్టి ను. ఈ సారి నాటకం కాదు. నిజం జరిగిపోతుంది. జీవితాలే నాటకాలు!"

●

ను తుపాకీ తీసి అందులో ఒకగుండు లోడ్' చేశాడు. వెంటనే దాన్ని భద్రంగా లో దాచి బాగా మత్తెక్కి-ఉండడంచేత లోనే గాఢంగా నిద్రపోయాడు.

★

గాలాపేసయ్యాక ప్రకాశ్ వచ్చి లేపితే తెలి ందతనికి, ప్రకాశ్‌ని చూస్తూనే ఒక్క పాటు అసహ్యదృష్టితో చూసి. వెంటనే నవ్వు తెచ్చుని, "ఏం ప్రకాశ్, ఏమిటి సంగ తి?" అని అడిగాడు.

"అబ్బే, మరేమీలేదు నాటకానికి టయిమవు తూంటే లేపాను. ఇకమీద తయారవండి. నేను కూడా మేకప్‌కి వెడుతున్నాను" అన్నాడు ప్రకాశ్ లేస్తూ.

"వెళ్లు మంచిది" అని చెప్పి, అతను వెళ్ళ గానే పళ్ళుబిగించి, "పాపం! ఆఖరిరోజు కావును నీ మేకప్‌కి!" అనుకున్నాడు సుందర్ తనలో. అతనిగుండె ఆవేశంతో దడదడాకొట్టుకుంది.

అతనిలో మత్తు పూర్తిగా పోయింది. అతను దుస్తులు ధరించి డ్రాయరు సొరుగులోంచి పిస్తోలు తీసి, తన జేబులో భద్రంగా వేసుకుని, స్టేజిమీదకొచ్చాడు.

మొదటిరంగాలన్నీ అతను ఆవేశంగా నటిం చాడు; అతనిప్పుడు నటించటంలేదు: ఇది నిజం గా అతని జీవితంలో ఒక భాగమే. అతను ప్రకాశ్‌ని యిప్పుడు హత్యచేస్తాడు. కాని ఈ రహస్యం అతనికి తప్ప ఇంకెవరికీ తెలియదు.

చివరిరంగం వచ్చింది. నాటకానికే ముఖ్య మైన రంగం యిది. అతని జీవితానికే యిదొక ముఖ్యఘట్టం. అతను సుభద్రని తిట్టాడు. యాదా ర్థంగా భయపెట్టాడు. కాని ప్రకాశ్ నిశ్చలంగా కోటుజేబుల్లో చేతులు పెట్టుకుని నిలుచున్నాడు. సుందర్ యొక్క అద్భుత నటనకి హాలంతా నిశ్శ బ్దంగా ఉంది. అంతా ఆశ్చర్యంగా శ్రద్ధగా చూస్తు న్నారు.

"ఇలా చూడు సుభద్రా! ఈ దగాకోరుని, ఈ రౌడీని నువ్వు ప్రేమించావు- ఏ భర్తయినా కొన్ని హద్దులవరకూ ఊరుకుంటాడు నువ్వు ఈ హద్దులు మీరిపోయావు. ఇదుగో! దీని ప్రతిఫలం!"

అని గర్జించి సుందర్ ప్రకాశ్‌ని చింతనిప్పు ల్లాంటి కళ్ళతో చూస్తూ, తన కోటుజేబులోంచి రివాల్వర్ తీసి ప్రకాశ్‌ని గురిచూసి పేల్చాడు- నిశ్శబ్దాన్ని చీల్చుకుంటూ పొగలు రంగస్థలం నిండా చిమ్మాయి- ప్రకాశ్ తప్పగా కూలబడి బడిపోయాడు

సుభద్ర నిశ్చేష్టతతో చూస్తూవుంటే, సుందర్ గడ్డిపరకని పారేసినట్లు ఆ తుపాకీని తెరలోకి పారేసి, సుభద్రకాళ్ళని చుట్టుకుని "ఇదే మన ఆఖరి కలయిక, నా ఈర్ష్యకి నువ్వు క్షమించవు, నాకు తెలుసు- నేను పోతున్నాను- శలవు" అంటో దుఃఖంతో గొంతుక పూడిపోయి, యిక మాట్లాడలేక, తేలిపోతున్న కాళ్ళతో స్టేజి లోపలికి నిష్క్రమించాడు-

స్టేజి దాటుతూనే అతను మూర్ఛపోయాడు-

నాటకం పూర్తి అయిపోయింది- సుందర్ యొక్క అద్భుతనటనాచాతుర్యానికి జనమంతా మెచ్చుకుంటూ, ఆశ్చర్యపోతూ నిష్క్రమించారు,

*

సుందర్‌కి తెలివచ్చేసరికి సుభద్ర అతనిజుట్టు తనచేతుల్లోకి తీసుకుని ఆత్రంగా చూస్తోంది అతనివంక. ఆమె ప్రక్కనే ఒక డాక్టరు ఉన్నాడు-

సుందర్ రెండోవేపు తలతిప్పాడు- చిరు నవ్వుతో ప్రకాశ్ నిలుచుని వున్నాడు. ప్రకాశ్! దెయ్యమైవచ్చాడా ఏమిటి?

సుందర్ వెలవెలబోతూ, "అc . అc. నేను... నేను. " అనబోతుంటే డాక్టర్ అందుకుని, "మరేంలేదు. కాస్తఅలసట మూలంగా ఈవిధంగా మూర్ఛపోయారు- అంతకంటె మరేం లేదు- కాస్తవిశ్రాంతి అవసరం-" అనిచెప్పి, మందిచ్చి వెళ్ళిపోయాడు.

సుభద్ర అతన్ని [illegible]లిగా కూర్చోబెట్టి, "ఏం, నిమ్మళంగావుందా?" అంది ప్రేమగా-

సుందర్‌కి ధ్యాసేలేదు- అతను ప్రకాశ్‌ని చూస్తూ, "ప్రకాశ్ ప్రకాశ్! మరి...నేనూ... నేనూ " అంటూంటే ప్రకాశ్ అందుకుని, "ఓ, చాలా అమోఘంగా నిర్వహించారు. ఈ పాత్ర మీయంత సమర్థతతోయింకెవ్వరూ నటించ లేదని ఊరంతా మారుమ్రోగి పోతోంది- ఈవిషాదాంత నాటికకి కంటనీరు పెట్టనివారులేరు-" అన్నాడు-

సుందర్ ఏదోఅనబోయాడు వెంటనె "మరేం భయంలేదు- నేనేం భూతాన్ని ప్రొద్దున్నే భోజనానికి వెడుతూమీగదిలోకి చూశాను- మీరు సారాతాగుతూ అంటూ: టలు వినిపించాయి- మీరు నిద్రపోగానే గదిలోకిప్రవేశించి, ఆతుపాకిలోగుండుతీ: మూలమందు కూరాను-" అనిచెప్పి, ( జేబులోంచి ఒకతుపాకిగుండు తీసి చూ:

సుందర్ తెల్లబోయి నోరుతెరుచుకు వుండిపోయాడు ఆతనిలో ఇప్పుడు ఈర్ష కారవాంఛ! ఆవేశం లేవు-

ప్రకాశ్ వెంటనే, "మరోలా అనుకో మీముందు నేనూ, సుభద్రా ఈనాటకం అ దుకు క్షమించాలి, ఇదికేవలం మీనటనని . వనమర్థతతో నిర్వహించడానికి పన్నిన నా తప్ప మరేంకాదు- యిలాగ మీరు అరివాల్వ గుండుపెడతారని నేననుకుంటూనే వున్నా- అ. కున్నట్లేఆయింద- మీనటన అమోఘంగావుంది. ఊరంతటా యిప్పుడు మీనటనా చాతుర్యాన్ని గూర్చిం సంభాషణలే-

"మీకొకశుభవార్తచెప్పాలి- రేపునేనుసుల ఎ అనే అమ్మాయిని పెళ్ళి చేసుకుంటున్నాను. మీరు తప్పక రావాలి," అంటూ శలవు తీసుకు న్నాడు ప్రకాశ్.

సుందర్ పాలిపోయిన ముఖం క్రమంగా చిరు నవ్వులోకి దిగింది,